చంద్రబాబుకు శుభాకాంక్షలు : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు : సార్వత్రిక ఎన్నికలలో అఖండ మెజారిటీ సాధించిన సందర్భంగా జోన్-5, గుంటూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) ఉండవల్లిలోని నివాసంలో టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో జోన్-5 పరిధిలోని 14 శాసనసభ, 2 పార్లమెంట్ స్థానాలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించినట్లు చంద్రబాబుకు తెలిపారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి జిల్లాలోనే అత్యధిక మెజారిటీ 52 వేలు సాదించినట్లు వెల్లడించారు.

నీట్-2024 ఫలితాల్లో భాష్యం మెడెక్స్ విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు : నీట్-2024 ఫలితాలలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఎం.సాయి జస్వంత్‌రెడ్డి ఆలిండియా సెకండ్ మార్క్ 715తో ఓపెన్ కేటగిరిలో 90వ ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. అదేవిధంగా వివిధ కేటగిరిల్లో టి.ముని కార్తీక్ 710 మార్కులతో 55వ ర్యాంక్..ఎస్.ప్రణయ్ విక్టర్ 700 మార్కులతో 51వ ర్యాంక్‌లతో పాటు 52 మంది విద్యార్థులు 600లు ఆపైన మార్కులు పొందినట్లు తెలిపారు. కేవలం ఒక్క బ్రాంచి నుంచి 118 మంది విద్యార్థులు ఫ్రీ మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందటం భాష్యంకే గర్వకారణమని, ఇంతటి అద్భుత ఫలితాలకు స్కూల్ మెడిమెయిమ్స్ కరిక్యులమ్ ముఖ్య కారణమన్నారు. తొలుత విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు, ప్రిన్సిపల్ హరిబాబులు అభినందించారు.

పెమ్మసాని, నజీర్‌కు శుభాకాంక్షలు : ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర రావుకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మహమ్మద్ నజీర్‌కు ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం అహల్యా హాస్పిటల్ ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం శుభపరిణామని అన్నారు. అదేవిధంగా విజయం సాధించిన నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం బీజేపీ మండలాధ్యక్షులు దుర్గా ప్రసాద్, పురుషోత్తం, బ్రిజేష్, రామకృష్ణ, శ్రీనివాస్, వెంకట రమణ తదితరులు ఉన్నారు.

నారా చంద్రబాబుకు అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నికల్లో అద్భుత విజయాలు సాధించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ కమిషన్ వైస్ చైర్మన్ జాషువా దేనియల్ అడిపి బుధవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మనస్ఫూర్తిగా దేవుని కోరుకుంటున్నాను అని ఆ ప్రకటనలో జాషువా తెలిపారు.

టీడీపీ, జనసేన సంబరాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో తాడేపల్లి గుండి మెడలో కొండ పాపులూరు గార్డెన్‌లో బుధవారం టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, ఖాసీంఖాన్, కొల్లి సురేష్, రమేష్, సుబ్బారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జంగాల సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి భారీ మెజార్టీతో విజయం సాధించట ంతో బుధవారం టీడీపీ సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ర్యాలీ నిర్వహించి, సంబరాలు నిర్వహించారు. జంగాల వెంకటేష్ మాట్లా డారు. ఈ కార్యక్రమంలో లింగంశెట్టి కిషోర్, జ్యోతిబసు, రాజా రమేష్, గాదె శ్రీనివాసరావు, దాసరి కృష్ణ, బసివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాధా రంగా నగర్‌లో జనసేన, టీడీపీ సంబరాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా బుధవారం వడ్డేశ్వరంలోని రాధా రంగా నగర్‌లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ, నాగేంద్రంల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు కె.సాంబ శివరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో టీడీపీ గెలుపై సంబరాలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని టీఎన్‌టీ యూసీ ఆధ్వర్యంలో టీఎన్ టీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారం చేపట్టి నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా విశ్వ విద్యాలయ ంలోని ప్రధాన ముఖద్వారం వద్ద కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఆచార్య సింహాచలం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విధానాల వలనే ఓటమిపాలైందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో..చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలిపారు. టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు వి. విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీకి ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రజలకు ముఖ్యంగా ఉద్యోగస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య వారధిగా టీఎన్‌టీయూసీ పని చేస్తుందన్నారు. పొన్నూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు రాబోయే మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రామ్ చంద్రన్, డాక్టర్ మందూరి వెంకటరమణ, నూతక్కి వెంకటేశ్వర్లు, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు అభిషేక్, ఆరే గోపి, శరత్ యాదవ్, వి.గోపి, కనకరాజు, డ్రైవర్ల శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలను ఓటర్లు తిరస్కరించారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :

- మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య రేపిన విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని ఓటర్లు తిరస్కరించారని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరులోని జనచైతన్య వేదిక కార్యాలయంలో 'ఎన్నికల ఫలితాల విశ్లేషణ'పై జనచైతన్య వేదిక నిర్వహించిన సమావేశానికి డొక్కా మాణిక్య వరప్రసాద్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రత్యర్థులను తిట్టాలని..వారితో ఘర్షణ పడాలని సజ్జల రామకృష్ణారెడ్డి పదేపదే చెబుతుండేవారని అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, వీటిపై విచారణ జరిపించాలని కోరారు. ఘర్షణలను ప్రేరేపించడం, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం, ప్రత్యర్థులను వెంటాడి, వేటడాన్ని ప్రజలు గమనించి సరైన సమయంలో సరైన తీర్పును ఇచ్చినారన్నారు. అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను, అవినీతిని, ఆంధ్ర ఓటర్లు తిరస్కరించారని, పోలీస్ వ్యవస్థను ఉపయోగించి ప్రత్యర్థులపై కేసులు పెట్టడం, భావ వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వకపోవడం, 13.5 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఊబిలోకి నెట్టడంపై ఆంధ్ర ప్రదేశ్ ఓటర్లు ఆగ్రహించినట్లు పేర్కొన్నారు. నీటిపారు దల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకపో వడం, మూడు రాజధానులు పేరిట మూడు ముక్కలాట ఆడటం, పెట్టు బడులను ఆకర్షించక పోవడం, పరిశ్ర మలను ప్రోత్సహించక పోవడం, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కృషి చేయకపోవడం, వ్యవస్థలను ధ్వంసం చేయ టం లాంటి చర్యలను నిరసిస్తూ ఓటర్లు తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో లేకపోవడం, సచివాలయానికి కేవలం మంత్రివర్గ సమావే శానికి మాత్రమే హాజరు కావటం, ప్రజల సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం మంత్రులకు ఇవ్వక పోవడం, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకపోవడం లాంటి లోపాలతో వైసీపీ ఘోరంగా ఓటమి పాలయ్యిందన్నారు. ప్రముఖ న్యాయ వాది నర్రా శ్రీనివాసులు మాట్లా డుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో అరాచకం.. దాడులు పెరిగాయని, వేలాది పోలీస్ కేసులు పెట్టి ప్రత్యర్థులను హింసించిన ఫలితమే నేటి ప్రజా తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డిఏఆర్ సుబ్రహ్మణ్యం, దీక్షిత ఫౌండేషన్ కన్వీనర్ ఎడ్లవల్లి కృష్ణ, మానవతా మాజీ కార్యదర్శి రమణబాబు, జన విజ్ఞాన వేదిక నేత గోరంట్ల వెంకటరావు, పాల్గొన్నారు.

అదరహో...అరవిందబాబు

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అంచనాలకు మించిన మెజారిటీతో గెలుపొందటంతో నియో జకవర్గంలోని ప్రజలు అదరహో..అరవిందబాబు అని నినదిస్తున్నారు. ఉద్దండ రాజకీయ నాయకుల కోటగా పేరున్న నరసరావుపేట నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి కుటుం బం, మాజీమంత్రి, స్పీకర్ దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావులు సుమారు ఐదు దశాబ్దాల పాటు ఎదురులేకుండా ఒకరిమార్చి ఒకరు ఎమ్మెల్యేలుగా గెలుపొంది మంత్రులుగా పని చేశారు. 2014 ఎన్నికల్లో డాక్టర్ కోడెల నరసరావుపేట నుంచి సత్తెనపల్లికి మారటం, నరసరావుపేట నియోజక వర్గాన్ని ఎన్డీయే కూటమిలో భాగంగా బీజేపీకి కేటాయించారు. దీంతో ఇక్కడి నుంచి వైసీపీ నుంచి పోటీ చేసిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బీజేపీ అభ్యర్థి నలబోతు వెంకటరావుపై గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో నామినేషన్ల చివరి సమయంలో టీడీపీ డాక్టర్ అరవిందబాబుకు సీటు కేటాయించింది. వైసీపీ గాలిలో డాక్టర్ అరవిందబాబు ఘర పరాజయం చెందారు. అయినా గత ఐదేళ్లుగా ఒకపక్క ఆర్థోపెడిక్ డాక్టర్‌గా బిజీగా ఉంటూ..మరోపక్క పార్టీ కార్యక్రమాల్లో చురుక్కుగా పాల్గొంటూ పార్టీ అధిష్టానాన్ని మెప్పించారు. గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసేందుకు ఆర్థిక, అండబలం కలిగిన పలువురు నాయకులు పోటీ పడ్డారు. పార్టీ అధిష్టానం డాక్టర్ అరవిందబాబు గత ఐదేళ్లుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనకే సీటు కేటాయించింది. అయితే రెడ్డి సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటమే కాకుండా వైసీపీ పార్టీ బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో గత 20 యేళ్లుగా కాంగ్రెస్ పార్టీ..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు వరుసగా గెలుపొందారు. దీంతో టీడీపీ అభ్యర్థి ఇక్కడ గెలవడం కష్టమని ప్రజల్లో..ఓటర్లలో భావన ఏర్పడింది. ప్రజల నాడి తెలిసిన డాక్టర్ అరవిందబాబు మాత్రం గత నాలుగేళ్లుగా తాను గెలుస్తున్నాను. అసెం బ్లీలో అడుగుపెడుతున్నానంటూ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల ఎదుట బలంగా నినదించేవారు. ఈసారి ఎన్నికల్లో ఆయనకు సీటు రావటమే కష్టమని ఆ పార్టీ శ్రేణులే చెవులు కొరుక్కునే తరుణంలో పట్టువిడువని విక్రమార్కుడిలా అధిష్టానాన్ని మెప్పించి..ఒప్పించి సీటు సాధించటమే కాకుండా వైసీపీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై సుమారు 19 వేల మెజారిటీతో ఘన విజయం సాధించి సంచలనం సృష్టించారు. ఎన్నికల సందర్భంగా వైసీపీ శ్రేణులు పోలింగ్ బూత్‌లను ఆక్రమించేందుకు ప్రయత్నించగా వారిని అడ్డుకోవడంలో అరవిందబాబు సఫలీకృతుల య్యారు. ఎన్నిక అనంతరం వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యాలయంపై దాడులు చేసేందుకు ప్రయత్నిం చగా ప్రతిదాడులు చేసి వారిని ఎదుర్కొన్నారు. దీంతో పౌరుషాల పురుటిగడ్డ నరసరావుపేట నియోజకవర్గంలో 20 యేళ్ల ముందున్న టీడీపీ, కాంగ్రెస్ రాజకీయ ఘర్షణలను మరోసారి గుర్తు చేశారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

పోటెత్తిన జనాభిమానం

విశాలాంధ్ర-మంగళగిరి : భారీ మెజారిటీతో గెలిపించుకున్న నారా లోకేష్‌ను కలిసేందుకు మంగళగిరి నియోజకవర్గం ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉండవల్లి నివాసానికి చేరుకున్నారు. తమ అభిమాన నేత లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ ఆప్యాయంగా పేరు పెట్టి మరీ పిలుస్తూ కష్టపడి పని చేసినందుకు ప్రతి ఒక్కరినీ అభిందనించారు.

నాదెండ్ల మనోహర్‌కు పలువురు అభినందనలు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి అసెంబ్లీ తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి తరఫున జనసేన అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారితో విజయం సాధించిన నాదెండ్ల మనోహర్‌కు బుధవారం తెనాలి జనసేన కార్యాలయంలో పలువురు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. అంగలకుదురు గణేష్ యూత్ వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం, బొద్దులూరి వేణు, గొల్లపూడి సాయి గిరి తదితరులు కలసి మనోహర్‌కు యలక్కాలతో తయారు చేసిన ప్రత్యేక మాలను, శాలువాతో అభినందనలు తెలియజేశారు. జాస్తి సరళ, బోయపాటి అరుణ, సూరపనేని అనూరాధ, కోగంటి భాస్కం రావు, కోగంటి వెంకట కోటేశ్వరరావు, రాయపాటి శ్రీనివాస రావు చెంచుపేటలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం మనోహర్‌ను కలిసి కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. పద్మసాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జి.వెంకటశివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు అందెబాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గొట్టు ముక్కల సుబ్బారావు, బిట్రా సుబ్బారావు, మాచర్ల శ్రీనివాసమూర్తి అభినందనలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర- తెనాలి : పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం తెనాలిలో పలువురు ఘనంగా నిర్వహించారు. తెనాలి మండల విద్యా శాఖ ఆధ్వర్య ంలో కొత్తపేటలోని కార్యాలయం వద్ద నిర్వహించారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్‌కు సంబంధించిన ప్లకార్డులతో ర్యాలీగా దేవీచౌక్ వద్దకు చేరుకుని నో యూజ్ సింగల్ ప్లాస్టిక్ సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఎంఇఓ వి.జయంతి బాబు మాట్లాడుతూ, విద్యాశాఖ ఆదేశాలను అనుసరిస్తూ విద్యార్థులకు పర్యావరణ ప్రాముఖ్యత బోధించడం మరియు వారిలో పర్యావరణ పరిరక్షణ పెంపొందించేలా పాఠశాల స్థాయిలో ఏకో క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్తీలైఫ్ స్టైల్‌ను అలవర్చుకోవాలని తెలిపారు. పర్యావరణ దినోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలను ఈ నెల 12 నుండి 19వ తేదీ వరకు వివిధ రకాలా యాక్టివిటీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి అందుకు సంబంధించిన రికార్డును కూడా మెయింటైన్ చేయలాని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ, తెనాలి వారి పిలుపు మేరకు తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భేతాళ ప్రభాకర్ అధ్యక్షతన తెనాలి కోర్టుల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు హరిదాసు గౌరీశంకర్, కిషోర్, గోన పుణ్యవతి, సుధాకర్, సీనియర్ న్యాయవాదులు తాడిబోయిన శ్రీనివాసరావు, మద్ది మల్లిఖర్జునరావు, హుస్సేన్, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ విచ్చేసిన తిరువూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాడికొండ : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు బుధవారం తన స్వగ్రామం తాడికొండ వచ్చారు. గ్రామంలోని అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం తొలిసారిగా తాటికొండ రావడంతో పలువురు స్నేహితులు, సన్నిహితులు, రక్త సంబంధీకులు, కుటుంబకులు, టీడీపీ పార్టీ నాయ కులు, కార్యకర్తలు శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. తల్లి కొలికేపూడి మంగమ్మకు పాదాభివందనం చేశారు. కొద్దిసేపు గ్రామస్తులతో ముచ్చటించిన అనంతరం తిరిగి వెళ్లారు.

7న తెనాలిలో జాబ్ మేళా

విశాలాంధ్ర-తెనాలి : తెనాలిలోని ప్రభుత్వ ఐటిఐ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ ఐటిఐ కళాశాల ఆవరణలో ఉద్యోగ మేళా, క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటిఐ, తెనాలి ప్రిన్సిపాల్ రావి చిన్న వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలకు ఐటిఐ ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్స్, వెల్డర్, యం.యం.వి., మెకానిక్ డీజిల్ అర్హతలు కలిగిన వారు తమ బయోడేటాతో పాటు విద్యార్హత మరియు ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకుని ఈ నెల 7వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తెనాలి గవర్నమెంటు ఐటిఐ ఆవరణలో జరిగే జాబ్‌మేళాలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9014491772 నెంబరులో సంప్రదించాలని తెలియజేశారు.

నారా లోకేష్ భారీ విజయం 13వ వార్డులో సంబరాలు

- రియాజ్ సహకారంతో 13వ వార్డులో ప్రతి ఇంటికి స్వీట్ బాక్సులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : సార్వత్రిక ఎన్నికల్లో నారా లోకేష్ భారీ విజయం సాధించడంపై మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఆధ్వర్యంలో 13వ వార్డులో టీడీపీ నాయకులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. బుధవారం 13వ వార్డులో షేక్ రియాజ్ సహకారంతో ప్రతి ఇంటింటికి స్వీట్ బాక్సులు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ 39 ఏళ్ల తరువాత మళ్లీ మంగళగిరి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఆనందంగా ఉందన్నారు. ఈ విజయాన్ని అందించిన ప్రజలకు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతి నేని శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇబ్రహీం, మంగళగిరి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, ఇస్లామిక్ ఫ్రంట్ కన్వీనర్ షేక్ అక్రం, పాల్గొన్నారు.

అరవపల్లి శ్రీను ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో.. మంగళగిరిలో నారా లోకేష్ భారీ మెజారిటీ వచ్చిన సందర్భంగా బుధవారం సాయంత్రం ప్రాతూరులో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

శాంతిభద్రలకు సహకరించండి : డీఎస్పీ

విశాలాంధ్ర-పొన్నూరు : ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో పొన్నూరు పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు బుధవారం మార్కెట్ జండా చెట్టు దగ్గర పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. తెనాలి డిఎస్పి రమేష్ నేతృత్వంలో అర్బన్ సీఐ వీ. భాస్కర్, ఎస్సై రాజకుమార్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలిం చారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రమేష్ హెచ్చరిం చారు.

అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పర్యావరణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవుని స్వార్థపూరిత చర్యల మూలంగానే గతంలో ఎన్నడూ లేనంత అతిపెద్ద సంక్షోభాన్ని పర్యావరణ ఎదుర్కొంటుందని, ప్రభుత్వాలకు ఒక స్పష్టమైన సమగ్రమైన విధానం అంటూ లేకపోవటం కూడా ఇందుకు కారణమని విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివం ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సదా శివం మాట్లాడుతూ పెరుగు తున్న ఉష్ణోగ్రతలు, కాలుష్యం వల్ల సమస్త జీవులే కాకుండా పరిణామ క్రమంలో ఎంతో విలువైన పాత్ర పోషించిన భూమి, అడవులు, గాలి వంటి సహజవనరులు తమలోని సహజత్వాన్ని కోల్పోతున్నాయ న్నారు. పర్యావరణ పరిరక్షణ ఉద్యమ నాయకులు పీఎస్ మూర్తి మాట్లాడుతూ మనదేశంలో కూడా మనభూమి అనే నినాదంతో భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, వై.మల్లిఖార్జునరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవితేజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక నల్లపాడు రైల్వే స్టేషన్ సమీపంలోని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ వారి కార్యాలయంలో బుధవారం మొక్కలు మొక్కలు నాటారు. సీనియర్ డివిషనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరుగా బాధ్యతలు వహిస్తున్న పి. రవితేజ, ఐఆర్ఎస్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించి మాట్లాడారు. పర్యావరణానికి వాటిల్లుతున్న ప్రమాదం దృష్ట్యా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం బాధ్యతగా తీసుకొని, వాటిని పరిరక్షించాలని కోరారు. అనంతరం పావులూరి రమేష్ మాట్లాడుతూ ప్రకృతిలో సమతుల్యత లోపించటం వలన భూమిపై మానవ మనగడకే ముప్పు ఏర్పడిందన్నారు. మానవత డైరెక్టర్ ఉప్పల సాంబశివరావు మాట్లాడుతూ మానవులు ప్రకృతి నుండి ఎన్నో తీసుకుంటున్నామని, మనం కూడా ప్రకృతికి తిరిగి ఇవ్వకపోతే వాతావరణం ప్రమాదంగా మారి మానవ మనుగడకే కష్టమయ్యే పరిస్థితులు నెలకొంటాయని, ఈ నేపథ్యంలో మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లకుండా ఉండాలంటే మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యదర్శి వర్రె సుబ్రహ్మణ్యం, ఉమా మహేశ్వర రావు, లక్ష్మీ సామ్రాజ్యం, గురువారెడ్డి, సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దు - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్లాస్టిక్ వస్తువులు వాడకం వల్ల అనేక రకాల క్యాన్సర్ రోగాలకు దారి తీస్తుందని గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసు పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి నాట్కోలో కీర్తన ట్రస్ట్ అధ్యక్షురాలు మేరీగ విజయలక్ష్మి ఆధ్వర్యంలో 'ప్రపంచ పర్యావరణ దినోత్సవ' సందర్భంగా గుడ్డ సంచులను రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. మేరిగ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం వల్ల అనేక ప్రమాదాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్లాస్టిక్ బ్యాగ్‌లు వద్దు గుడ్డ సంచులు ఎంతో ఉపయోగమన్నారు. ప్లాస్టిక్ వాడకంపై పోరాటం చేయాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం మానేసి గుడ్డతో తయారు చేసిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్లు ఆశా సజని, గంగమ్మ, కిరణ్మయి పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో ఘన విజయం సాధించి నూతనంగా ఏర్పాటు అయిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వానికి 'గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు బత్తుల అంకమ్మరావు, విప్పర్తి నిఖిల్ కృష్ణ, బీఆర్ఆర్ కిషోర్ బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ఏర్పాటైన ఎన్డీయే కూటమి ప్రభుత్వం రానున్న రోజులలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి.. సంక్షేమానికి కృషి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు భాగస్వాములుగా ఉంటూ ప్రభుత్వం అమలు పరిచే సంక్షేమ పథకాలను ఈ రాష్ట్ర ప్రజలకు అందించడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలు అందిస్తూ వస్తున్న గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు నూతన ప్రభుత్వంలో ప్రజలకు మరింత ఉత్సాహంగా పని చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలకు సేవలు మరింత ఉత్సాహంగా అందిస్తామన్నారు.

CHANGE OF NAME

I, CHALUVADI NAGAVEERA VENKATA KRISHNA VASANTH (Old Name), S/o. CHALUVADI BHASKAR, Resident of Door No.69-249, Flat No.5C, Bommarillu Apartment, IPD Colony Main Road, Guntur - 522003, Guntur District, A.P. I have changed my name as CHALUVADI VASANTH ESWAR (New Name) S/o. CHALUVADI BHASKAR. Hereafter my name is known as CHALUVADI VASANTH ESWAR (New Name) S/o. CHALUVADI BHASKAR.

CHANGE OF NAME

I, CHANDRAGIRI PADMAVATHI (Old Name), D/o. (Late) VEMULA VEERAIAH, Resident of Door No.2-14-109/D, Envy Homes, 4th Line Syamala Nagar, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my name as VEMULA PADMAVATHI (New Name) D/o. (Late) VEMULA VEERAIAH. Hereafter my name is known as VEMULA PADMAVATHI (New Name) D/o. (Late) VEMULA VEERAIAH.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ,సంగడిగుంట,పొన్నూరు రోడ్డు, పంచవటి అపార్ట్‌మెంట్ 7వ బ్లాక్ కాపురసుడు షేక్ మహమ్మద్ ఇమాద్‌ఉద్దీన్, తండ్రి. షేక్ మహమ్మద్ సలావుద్దీన్ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు, శ్రీకల్పతరువు టౌన్‌షిప్ గుంటూరు గారి వద్ద నుండి కొనుగోలుచేసిన షెడ్యూలు దాఖలా ఆస్తివివరం: లే-అవుట్ ప్లాట్ నెం.115కు హద్దులు. తూర్పు:లేఅవుట్ ప్లాను దాఖలా అ.40లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.50లు, దక్షిణం:లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.114రు స్థలము హద్దు అ.53లు, పడమర: లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.96రు స్థలము హద్దు అ.64-5లు, ఉత్తరం:లే-అవుట్ ప్లాను దాఖలా అ.60లు వెడల్పుగల రోడ్డు హద్దు అ.53లు. ఈహద్దుల మధ్య చ.గ.338లు లేక చ.మీ.282-60 ల్ల ఖాళీ నివేశనస్థలము యొక్క రిజిస్ట్రేషన్ ఒరిజినల్ అగ్రిమెంటును ది.24-05-2024న తన ఇంటి నుండి రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు వెళ్ళుచుండగా ఇ.సి.కాగితములు, ఒరిజినల్ అగ్రిమెంటు పోయినవి. ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, పై తెలిపిన ఒరిజినల్ అగ్రిమెంటు ఎవరికైనా దొరికినయెడల ఈక్రింది అడ్రస్‌కు పంపించవలసినదిగా కోరుచున్నాము.

సయ్యద్ నూరుద్దీన్, అడ్వకేట్, నగరంపాలెం,గుంటూరు, సెల్: 9440834128
పార్టీపేరు: యం.ఏ. రఫీబేగ్, సెల్: 8142830349

బహిరంగ ప్రకటన

మాక్లయింట్స్ అయిన గుంటూరు సిటీ, యన్.జి.ఓ.కాలనీ, డోర్.నెం.91-4-180, కాపురస్తులు జొన్నల వీరారెడ్డిగారి భార్య 1)శివ పార్వతి, వీరి కుమార్తె మరియు కుమారుడు 2) రేణుకాదేవి,3)రవికుమార్ రెడ్డి గార్ల సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మేడికొండూరు(మం), పేరేచర్ల గ్రామ కాపురస్తులు చిట్టినేని కృష్ణమ్మగారి కుమారుడు కనకయ్య గారు ది.01-08-1955న విక్రయ దస్తావేజు నెం.2598/1955గా గుంటూరు యస్.ఆర్.ఓ.ద్వారా య.3-03 1/2సెంట్లు భూమిని క్రయం పొంది సర్వ హక్కులతో అనుభవించుచూ గతించిన దరిమిలా ఆయన కుమారులైన 1) చిట్టినేని రామయ్య, 2) చిట్టినేని సాంబయ్య, 3) చిట్టినేని కృష్ణమూర్తి గార్లకు సంక్రమించిందని వారు ముగ్గురూ 1980వ సం॥కు పూర్వమే మూజువాని భాగపంపిణీ చేసుకొని ఎవరి వాటాకు రాబడిన ఆస్తిని వారే స్వాధీనపరచుకొని అనుభవించుచున్నారు. అట్టి ఆస్తిలో మూజువాణీ భాగపంపిణీ రీత్యా చిట్టినేని కృష్ణమూర్తి గారికి య.1-53సెంట్లు భూమి సంక్రమించి సర్వ హక్కులతో అనుభవించుచూ మరణించిన దరిమిలా ఆయన భార్య చిట్టినేని అనసూర్యమ్మ@అనసూర్య గారు స్వాధీన పరచుకొని రెవిన్యూ రికార్డులలో తన పేరు నమోదు చేయించుకొని అనుభవించుచూ సదరు ఆస్తి గురించి ఒక వీలు నామా వ్రాయించి ద.నెం.72/BK3/2018 యస్.ఆర్.ఓ. నల్లపాడుగా తన తదనంతరం అమలు జరుగులాగున రిజిష్టర్ చేయించి, ఎట్టి మార్పు చేర్పులు చేయకుండా ది.03-07-2018న గతించిన దర్మిలా సదరు వీలునామ లోని అంశముల ప్రకారం చిట్టినేని రాజేష్ గారి వాటాగా య.1-02 శెంట్లు సంక్రమించి సర్వ హక్కులతో అనుభవించుచూ రెవిన్యూ రికార్డులలో తన పేరు నమోదు చేయించుకొని, గుంటూరు మండలం తహశీల్దారు వారిచే ఖాతా/పట్టా నెం.1894గా పొంది యున్నానని చెప్పి ఉన్నారు. అట్టి ఆస్తిని విక్రయించుటకు బహిరంగ పరచగా మా క్లయింట్స్ సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు సిద్ధపడి ది.27-05-2024న విక్రయ బయానా అగ్రిమెంట్ కుదుర్చుకొని కొంత క్రయధనం చెల్లించి ఉన్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు, కోర్టు జప్తులు, ఇతర క్లైయిములు వగైరా ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 21 రోజులలో మాకు గాని, మాక్లయింట్లకు గాని వ్రాత పూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు. గడువులోగా ఎట్టి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి మా క్లయింట్లు 2&3 పేరున సదరు చిట్టినేని రాజేష్ గారి తరపున వారి తల్లి గారైన చిట్టినేని రాజేశ్వరి గారి వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజులను పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, మా క్లయింట్ల హక్కులను గాని బైండుచేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు:గుంటూరు డి., నల్లపాడు సబ్.డి.,యిలకా చినపలకలూరు గ్రామ పంచాయితీయేరియాలో చేరిన చిన పలకలూరు గ్రామ డి.నెం.329-2ఏరు, య.1-53సెంట్లు భూమిలో రెవిన్యూ రికార్డులను అనుసరించి అనగా అడంగలు, 1-బి నమూనా (R.O.R)మరియు పట్టాదారు పాసుపుస్తకం ప్రకారం చినపలకలూరు గ్రామ డి.నెం.329-2 ఎ3రు బాపతు య.1-02 శెంట్లు శేరి మెరక భూమికి హద్దులు:తూర్పు:చిట్టినేని ప్రియాంక గారి భూమి, దక్షిణం:పాదిలి లావణ్య, వగైరాల భూమి, పడమర: అలపాటి సాంబయ్య భూమి, ఉత్తరం:యర్రాకుల సింధూరి వగైరాల భూమి.

D. అరుణ్ కుమార్, పి. శ్రీరామ్ రెడ్డి, అడ్వకేట్స్, డోర్ నెం.18-36,కొరిటెపాడు, గుంటూరు, సెల్: 9985760922

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఎన్ఎంఎంఎస్-2023 పరీక్షల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్-2023 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ బి.రవినాయక్ బుధవారం తెలిపారు. ఇటీవల జరిగిన ఈ పరీక్షలో తమ పాఠశాలకు చెందిన షేక్ రాఫియా తబుస్సన్ 122 మార్కులు, ఉప్పు శ్రీకృష్ణ చైతన్య 117 మార్కులు, పోలిశెట్టి రమ్య 111 మార్కులు, పేరుపోగు శైలు 110 మార్కులు, డి.జ్యోత్స్న చౌడేశ్వరీ 110 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచి స్కాలర్‌షిప్ కు అర్హత సాధించార న్నారు. ఇది తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎంఎం ఎస్ పరీక్షలో ఉత్తీర్ణులై విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

తరలివచ్చిన అభిమానగణం.. వెల్లువెత్తిన అభినందనలు

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభంజనంలో అపూర్వ విజయం అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన జీవీ ఆంజనేయులుకు అభిమానగణం నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం నాటి ఫలితాల్లో ప్రత్యర్థుల అంచనాలకు కూడా అందని రీతిలో 30,267 ఆధిక్యంతో గెలుపొందిన జీవీ ఇంటికి పార్టీ కార్యాలయానికి బుధవారం పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు తరలివచ్చారు. తన నివాసానికి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలను జీవీ ఆంజనేయులు ఆప్యాయంగా పలకరించారు. కారుపై ఎక్కి వారం దరికీ అభివాదం చేశారు. క్లిష్ట సమయంలో జీవితంలో మరిచిపోలేని ఘన విజయాన్ని అందించిన వినుకొండ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. తన విజయానికి శ్రమించిన ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అవసరమైన పత్రాలు అందిస్తే 20 రోజుల్లోనే పెన్షన్ మంజూరు

- పీఎఫ్ రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ వెల్లడి

విశాలాంధ్ర-నరసరావుపేట : నెలవారీ సక్రమ చెల్లింపులతో పాటు తగిన పత్రాలు అందజేస్తే 58 సంవత్సరాలు నిండిన సభ్యులకు కేవలం 20 రోజుల్లోనే పెన్షన్ మంజూరు చేస్తామని ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ చెప్పారు. విశాలాంధ్ర, ఆంధ్రభూమి తదితర దినపత్రికల్లో 40ఏళ్ల పాటు పని చేసిన సీనియర్ జర్నలిస్టు కొమ్మాల పాటి శరశ్చంద్ర జ్యోతిశ్రీకి బుధవారం తమ కార్యాలయంలో పెన్షన్ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ కమిషనర్ రాజేష్ మాట్లా డుతూ 58ఏళ్ల వయసులోపు కనీసం 12నెలల పాటు సంస్థ యజమాని, సభ్యుని షేరుధనం చెల్లింపులు జరిగి ఉంటే పెన్షన్‌కు అర్హులవుతారని తెలి పారు. రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్.. ఇలా కేటగిరి ఏదైనా కనీసం 20 మంది ఉద్యోగులు కలిగిన సంస్థలన్నీ పీఎఫ్ సేవల పరిధిలోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కనీసం 12నెలల చెల్లింపులు జరిగి సర్వీసులో ఉంటూ అకాల మరణానికి గురైన సభ్యునికి 7లక్షల రూపాయల బీమా సొమ్ము, అలాగే పిఎఫ్ సభ్యత్వం కలిగి కనీసం రెండు మాసాల పాటు చెల్లింపులు జరిగి ఉంటే రెండున్నర లక్షల రూపాయల వరకు బీమా సొమ్ము లభిస్తుందని ఆయన వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్ జీఆర్‌జెఆర్ మాధవ శంకర్ మాట్లాడుతూ తమ కార్యాలయ పరిధిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలు ఉండగా, దాదాపుగా 20లక్షల మంది పీఎఫ్ సభ్యత్వం కలిగి ఉన్నారని, వీరందరికీ తాము నిరంతరం విశేష సేవలు అందిస్తున్నామన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ అందిస్తున్న సేవలు, సౌకర్యాల పట్ల కార్మికులను చైతన్యపరచడంలో పాత్రికే యులు ఎల్లవేళలా ముందుంటారని చెప్పారు. విశాలాంధ్ర దినపత్రికలో సుదీర్ఘ కాలం పని చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎం.రమేష్‌బాబు, పాల్గొన్నారు.

జీవీ ఆంజనేయులుకు వేదాశీర్వచనాలు

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర భవిష్యత్ రీత్యా చావోరేవో లాంటి కీలకమైన పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో ఏకపక్ష విజయం అందుకున్న వినుకొండ కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన జీవీ ఆంజనేయులుకు వేదశీర్వచనాలు పండితులు అందించారు. కనీవినీ ఎరుగని ఆధిక్యంతో గెలుపొందిన జీవి మరింత ఉన్నత స్థానాలు అందుకోవాలని, కొత్తగా కొలువుదీరబోతున్న కూటమి ప్రభుత్వంలో మంచి అవకాశాలు లభించాలని దీవించారు. బుధవారం వినుకొండ కొత్తపేట లోని జీవి నివాసంలో కలసిన వేదపం డితులు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం జీవిని సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఆయన నేతృత్వంలో వినుకొండ నియోజవర్గం ప్రజలు అందరికీ మేలు జరగాలని, అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి కావాలని వారంతా ఆకాంక్షించారు.

ప్రజల రుణం తీర్చుకోలేనిది : లీలావతి

విశాలాంధ్ర- వినుకొండ : ఎన్ని జన్మలెత్తినా వినుకొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, నూత నంగా గెలుపొందిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి గోను గుంట్ల లీలావతి అన్నారు. బుధ వారం జీవి గృహంలో వారు మాట్లాడుతూ ప్రజలు భారీ మెజార్టీతో తనని, పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులను అలాగే నరసరావుపేట పార్లమెంటు అభ్యర్దిని లావు శ్రీకృష్ణదేవరాయలను అధిక మెజార్టీతో గెలిపించినం దుకు పల్నాడు జిల్లా ప్రజలకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయ కులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సహకారంతో వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో వరికపూడిసెల ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని జీవి అన్నారు.

ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం : బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం మీడియాతో మాట్లా డుతూ, అధికారంలో ప్రజలకు అనేక విధాలుగా మేలును చేశాం అని, మంచి నీటి సమస్యతో పాటు అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ, నాకు ఓటు వేసి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే గా గెలిచిన జీవీ ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు. ఎవరూ కూడా అధైర్య పడాల్సిన పరిస్థితి లేదని మీకు నేను అండగా అన్ని వేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఓటమి శాశ్వతం కాదని గుర్తుచేసుకోవాలన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ : ఎస్పీ మల్లికా గర్గ్

విశాలాంధ్ర- వినుకొండ : సార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం జూన్ 4వ తేదీ జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రకీయ పల్నాడు జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికి 144 సెక్షన్ అమల్లో ఉందని ఎలాంటి చిన్న అలర్లు ఘర్షణ లకు పాల్పడిన వారిని ఉపేక్షించేదే లేదని స్పష్టం చేసారు. కౌంటింగ్ తరువాత గ్రామాల్లో చిన్న చిన్న అల్లర్లకు పాల్పడుతున్నారని ఇళ్లపై రాళ్లు వేస్తున్నారని అవికూడా సీరియస్‌గా తీసుకొని కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఎన్నికల రోజు జరిగిన ఘర్షణలు అల్లర్లపై ఇప్పటికే పల్నాడుజిల్లాకు చెడ్డపేరు వచ్చిందని ఆ చెడ్డపేరు పోవాలంటే పోలీస్ శాఖకు ప్రజల సహాయ సహకారాలు అవసరమ న్నారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ కఠినంగా ఉంటు ందని ప్రజల ఆస్తులపై ఎలాంటి దాడులు జరిగిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. 144 సెక్షన్ మా కోసం కాదని ప్రజల శాంతి భద్ర తల కోసమేనని తెలిపారు. బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించామని వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. 144 సెక్షన్ పొడిగించాల లేదా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బాలాజీ లాత్కర్‌తో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామన్నారు. 144 సెక్షన్ ముగిసే వరకు ప్రజలు రోడ్ల మీదకు రావద్దన్నారు. ఇప్పటికే సీనియర్ పోలీస్ అధికారు లను జిల్లాలోని అన్ని మండలాలకు పంపించటం జరిగిందని, చిన్న ఘర్షణ జరిగిన పోలీస్ శాఖ చూస్తూ ఉరుకోదని ఎస్పీ హెచ్చరించారు.

పిన్నెల్లి అరెస్ట్‌కు రంగం సిద్ధం

విశాలాంధ్ర-నరసరావుపేట : మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గురువారం అరెస్ట్ చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల సందర్భంగా మాచర్ల నియోజక వర్గంలో జరిగిన అల్లర్లు, ఈవీఎంల ధ్వంసంకు సంబందించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల అనంతరం జరిగిన గొడవలకు సంబందించి పలువురు ఫిర్యాదులు చేయటంతో మరో రెండు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా ఆయన పోలీసులకు దొరకకుండా హైకోర్టులో ముందస్తు బెయిల్ పొందారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు (6వ తేదీ)ఆయనను అరెస్ట్ చేయవద్దని, నరసరావుపేటలోనే ఉండాలని ఎస్పీ కార్యాలయంలో రోజూ సంతకం చేయాలని షరతులతో హైకోర్టు పిన్నెల్లికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దీంతో పిన్నెల్లి నరసరావుపేటలోనే ఉంటూ ఎస్పీ కార్యాలయంలో సంతకం చేస్తూ ఉన్నారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సమయం గురువారంతో ముగుస్తుండటంతో పట్టణంలోని ఓ ఇంట్లో ఉంటున్న పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయన ఉంటున్న ఇంటి వద్ద ఇనుప కంచెలను ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదే కేసులో బాధితులు సుప్రీంకోర్టులో బెయిల్‌ను రద్దు చేయాలని కేసు వేశారు. హైకోర్టు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేయటంపై సుప్రీంకోర్టు తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. పిన్నెల్లిని ఎన్నికల కౌంటింగ్ హాలు వద్దకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆధ్వర్యంలో పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొమ్మాలపాటి, వెన్నా సాంబశివారెడ్డి

విశాలాంధ్ర-పెదకూరపాడు : తన పట్టుదల, మొక్కవోని దీక్షతో మంగళగిరిలో రికార్డు మెజారిటీతో విజయం సాధించి చరిత్ర సృష్టించిన మా యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి వెన్నా సాంశివారెడ్డి, మద్దిని నరసింహారావు, బత్తుల వెంకటరావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

అందరూ సమన్వయంతో వ్యవహరించాలి : కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : విధ్వంసం మన విధానం కాదని అందరూ సమన్వయంతో వ్యవహరించాలని ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని సత్తెనపల్లి అసెంబ్లీ నియోజక వర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తన శ్రేణులను కోరారు తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కూడా క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం మనమందరం భుజం భుజం కలిపి ముందుకు సాగుదాం అన్నారు అరాచక పాలన అంతానికి కూటమి నాయకులు కార్య కర్తలు విశేష కృషి చేశారని వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని కన్నా తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు తగిన ప్రణాళిక ముందుకు సాగుదాం అన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి : ఎంఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర-రెంటచింతల : మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణాన్ని కాపాడ వచ్చునని వర్క్స్ ఉపాధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచే ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరాశక్తి సిమె ంటు పరిశ్రమ ప్రాంగణంలో 2 ఎకరాలలో విస్తీర్ణంలో దాదాపుగా 2000 మొక్కలు నాటారు. కార్యక్రమంలో పరాశక్తి అధికారులు జనరల్ మేనేజర్ ప్రాసెస్ ఎం.రామకృష్ణారెడ్డి, జీ చంద్రశేఖర్, మల్లికార్జునరావు, పలువురు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

కూటమి భారీ విజయంతో టీడీపీ, జనసేన నేతల సంబరాలు

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : రాష్ట్రంలో కూటమి భారీ విజయం సాధించడంతో టీడీపీ, జనసేన నేతలు బుధవారం విజయపురిసౌత్‌లో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం టీడీపీ నాయకుడు డాక్టర్ ఎన్.బసివిరెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌లపై నమ్మకంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు కూటమిని గెలిపించుకున్నార న్నారు. మాచర్ల నియోజకవర్గంలో జూలకంటి బ్రహ్మారెడ్డిని రికార్డ్ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకొని సత్తా చాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి అప్పలరాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, రంగా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : నంబూరు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ప్రకటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, తన కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిలో తన వెంట నడిచిన వారిని తాను ఎప్పటికీ మర్చిపోలే నన్నారు. గెలిచినా, ఓడినా, తాను ప్రజల మనిషిని అని, నిత్యం ప్రజ లకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెంద వద్దని, మనోధైర్యం చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

తెనాలిలో బొల్లిముంతల శివరామకృష్ణ 20వ వర్ధంతి

విశాలాంధ్ర- తెనాలి : ప్రముఖ అభ్యుదయ సినీ రచయిత బొల్లిముంత శివరామకృష్ణ 20వ వర్ధంతి సభ ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటలకు సీనియర్ సిటిజన్స్ హాలు, కవిరాజ పార్కు, గాంధీనగర్ నందు అభ్యుదయ కళా సమితి మరియు ఇస్కఫ్ ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు బెల్లంకొండ వెంకట్ తెలిపారు. ఈ సభలో స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి సాహితీవేత్తలు పాల్గొంటారని తెలిపారు. జానపద గేయాల ఆలా పన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. సాహితీవేత్తలు, కళాకారులు, కళాభిమానులు, రచయితలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జగన్ రెడ్డిపై కేసులను విచారించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : రాష్ట్రంలోని అన్నీవర్గాల ప్రజలను హింసపెట్టి చేసిన పాల నను ప్రజలు ఛీ కొట్టారని, ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే విధ్వంసకర పరిపాలనకు శ్రీకారం చుట్టిన ఆయనకు ప్రజలు అదేవిధ ంగా బుద్ధి చెప్పారని దివ్యాంగులు , వయోవృద్ధులు సహాయ సంస్థ మాజీ చైర్మన్ గోను గుంట్ల కోటేశ్వరరావు అన్నారు. నరసరావుపేటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో బుధవారం గోనుగుంట్ల మీడియా సమావేశంలో మాట్లాడారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూ వారందరిని నిలువున మోసం చేయడంతోనే జగన్‌ను ఓడించారన్నారు. దివ్యాంగులు, అవ్వాతాతలకు ఇవ్వాల్సిన పింఛను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతోనే ఘోర ఓటమి చెందాడన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలయికతో ఈ అద్భుతమైన విజయం చేకూరిందన్నారు. జగన్ రెడ్డి ఇక నుంచి ఖాళీగానే ఉంటాడని, అతనిపై ఉన్న కేసులను న్యాయస్థానాలు మూడు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. నరసరావుపేట, మాచర్ల నియోజకవర్గాల్లో సుదీర్ఘ కాలం తర్వాత విజయం సాధించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. జిల్లాలో పార్లమెంట్ స్థానంతో పాటు ఏడింటికి ఏడు శాసనసభ స్థానాల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో గొట్టిపాటి జనార్దన్ బాబు, షేక్ రఫీ, మక్కెన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో పూజలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించి 165 స్థానాలు కైవసం చేసుకోవడం పట్ల బుధవారం మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక తూర్పు బజారున గల శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో పిడుగురాళ్లకు చెందిన కెఎస్ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్‌రావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం శుభపరిణామమని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల, నిరుద్యోగుల, రైతుల ప్రయోజనాల కోసం టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అభినందనీయమన్నారు. అనంతరం ఆలయంలో కోనేటి నరసింహారావు బ్రదర్స్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి, 108 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ నాయకులు రోశయ్య, ఏడుకొండలు, కోటేశ్వరరావు, రామాంజనేయులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కష్టానికి రికార్డు స్థాయి సీట్లు : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని గుర్తుంచుకునే ప్రజలు కూటమికి అఖండ విజయం అందించారని తెలుగుదేశం సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యేగా గెలిచిన జీవీ ఆంజనేయులు బుధవారం విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు నవ్యాంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఐదేళ్లలో చంద్ర బాబు అమరావతి, పోలవరం లాంటి అనేక నిర్మాణాలు పూర్తి చేయడం కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు. రాత్రింబ వళ్లు చంద్రబాబు చేసిన కృషి మనస్సులో ఉండబట్టే ప్రస్తుత ఎన్నికల్లో ఎన్డీఏకి రికార్డుస్థాయి మెజార్టీలతో ప్రజలు 164 సీట్లు అందించారన్నారు. విజయయాత్స వాల్లో భాగంగా బుధవారం వినుకొండ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు మాట్లాడిన జీవీ ఇది పూర్తిగా ప్రజా విజయమన్నారు. దుర్మార్గపు, అవినీతి, అరాచక పాలనకు ఓటుతోనే సమాధి కట్టారని హర్షం వ్యక్తం జీవి చేశారు. జగన్ అయిదేళ్లలో కుక్కలు చింపిన విస్తరిలా చేసిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి, అభివృద్ధి పథంలో నడిపించడమే ఇప్పుడు చంద్రబాబు ముందున్న సవాల్‌గా పేర్కొన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల్ని ఆహ్వానించడం, సులభతర వాణిజ్యంలో రాష్ట్రాన్ని మళ్లీ నంబర్-1 స్థానంలో చంద్రబాబు నిలబెడతారనే విశ్వాసం అందరికీ ఉందన్నారు. అదే లక్ష్యంతో తాగునీటి సమస్య నుంచి అన్నీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అంచెలంచెలుగా అమలు చేసి చంద్రబాబు సుపరిపాలన అందించబోతున్నారన్నారు. పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలుగా గెలిచిన వారమంతా ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన ఈ సందర్భంగా మాటిచ్చారు. 30767 ఓట్లతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలనే జీవితలక్ష్యమే తనను ముందుకు నడిపించిందనీ స్పష్టం చేశారు. ముగిసిన ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో సహా 3పార్టీల నాయకులు, కార్యకర్తలు కొండంత అండగా నిలబడి ముందుకు నడిపించారన్నారు. ప్రజలు ఆశీస్సులు, దీవెనలు మరచిపోలేనివన్నారు. ఇంటింటికీ సురక్షిత నీరు అందించే లక్ష్యాన్ని భగవంతుడు నెరవేరుస్తాడని, తన ఆశయానికి, సంకల్పానికి భగవంతుడితో పాటు చంద్రబాబు ఆశీస్సులు, అండదండలు ఉంటాయని ఆశిస్తున్నానని అన్నారు. వరికపూడిశెల, గోదావరి-పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయడానికి చంద్రబాబు సహకారం తీసుకుంటానని తెలిపారు. స్థానిక ఎస్ఎస్పీ మైదానంలో టీటీడీ కల్యాణ మండపం, షాదీఖానా, గుర్రం జాషువా గ్రంథాలయం, ఎస్సీ, బీసీ భవనాలతో పాటు పెద్ద స్టేడియం, నంబర్ వన్ పార్కు అవన్నీ తన కళ్లముందు కనిపిస్తున్నా యని అవన్నీ త్వరగా పూర్తి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ వినుకొండ నుంచి 5వసారి పోటీ చేయడమే కాక మూడోసారి విజయం సాధించిన జీవీకి వ్యక్తిగతంగా, కూటమి తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. వినుకొండ అభివృద్ధికి జీవీ నిర్దుష్ట ప్రణాళికలు తయారు చేశారన్న మక్కెన శాశ్వత తాగునీటి పథకం, ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కావాలని కోరుకుంటున్నామన్నారు. దాంతోబాటే మాస్టర్ ప్లాన్ ప్రణాళికతో జీవీ వినుకొండను అభివృద్ధి చేస్తారని, తాము కూడా సహకరిస్తామని పేర్కొన్నారు. కచ్చితంగా రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుతో పాటు బొల్లాపల్లి జలాశయం, వరికపూడిశెల ప్రాజెక్టు కూడా పూర్తవుతుందని మక్కెన అన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం-జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

విశాలాంధ్ర-మాచర్ల : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని స్థానిక మున్సిఫ్ కోర్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నగరవనంలో బుధవారం న్యాయ అవగాహన సదస్సును నిర్వహించి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ జనాభా పెరిగి అడవుల శాతం రానురాను తగ్గిపో తుందన్నారు. ఇప్పటికే వాతావరణం పొల్యూట్ అయిందన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల డివిజనల్ ఫారెస్ట్ అధికారి విద్యా, ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది వై.కృష్ణమూర్తి, మెట్టు గోవింద రెడ్డి, వై శ్రీహరి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడు అనిల్‌ను పరామర్శ : ఎమ్మెల్యే జీవీ

- దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



విశాలాంధ్ర-వినుకొండ : మండలం లోని కొప్పుకొండ గ్రామానికి చెందిన నగిరి అనిల్ అనే టీడీపీ కార్యకర్తపై గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపడి ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే జీవీ బుధవారం క్షతగాత్రుని పరామర్శించారు. మంగళవారం వెలు వడిన ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేనకు వచ్చిన ఆదిత్యతపై తాను స్టేటస్లో పెట్టుకున్నానని, గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కోలా నాగేశ్వరరావు, నూలి గురునాథంతో పాటు మరో ఇద్దరు కర్రలతో దాడి చేసి కాలు విరగగొట్టారని, దాడిలో నరం పూర్తిగా దెబ్బతిని కాలు కదలటం లేదన్నారు. దీంతో ఆపరేషన్ చేయాలంటూ వైద్యులు తెలిపారని బాధితుడు ఎమ్మెల్యే వద్ద వాపోయాడు. మీరు అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, దాడి చేసిన వైసీపీ దుండగలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

నిజమైన సత్తెనపల్లి సెంటిమెంట్ !

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో గెలిచిన పార్టీని రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్న సెంటి మెంట్ మరోసారి రుజువైంది. 1972లో జరిగిన సార్వత్సాక ఎన్నికల నుంచి ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే అదే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఈ సెంటిమెంట్ పై మరింత నమ్మకం పెరిగింది. ప్రస్తుత సంవత్సర ఎన్నికల పోలింగ్ ముందు అన్ని రాజకీయ పార్టీలు ఈ సెంటిమెంటెను పదేపదే చర్చించు కోవడం గమనార్హం గత ఎన్నికల్లో సత్తెనపల్లి నుండి వైకాపా అభ్యర్థిగా అంబటి రాంబాబు విజయం సాధించగా రాష్ట్రంలో వైసీపీ అధికారం చేపట్టింది. అదే ఆనవాయితీ కొనసాగిస్తూ మంగళవారం వెలువరించిన ఎన్నికల ఫలితాలలో సత్తెనపల్లి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కన్నా 20 వేల పై చిలుకు మెజార్టీతో విజయం సాధించగా అదే ఆనవాయితీగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారాన్ని హస్తగతం చేసుకుంది.

న్యాయవాది ఏటుంటే అటే విజయం ....

స్థానిక న్యాయవాది ఉల్లం శేషగిరిరావు గత నాలుగు ఎన్నికలుగా ప్రతి ఎన్నికలలో పార్టీ మారుతూ విజయానికి సంకేతంగా నిలుస్తున్నారు. ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి శాసనసభ్యునిగా పోటీ చేసిన కాలంలో ఆయనతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ తదుపరి ఎన్నికల్లో శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివ ప్రసాద్ పంచన చేరి ఆయన విజయానికి కృషి చేశారు. ఆ తదనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోడెలను వీడి అంబటి రాంబాబు విజయం కోసం కృషి చేశారు. నేడు జరిగిన ఎన్నికలలో మాజీ మంత్రి సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ విజయం కోసం పనిచేశారు. ప్రతి ఎన్నికలలో పార్టీ మారుతూ ఆ పార్టీ కోసం పనిచేస్తున్న న్యాయవాది ఎటువైపు ప్రచారం నిర్వహిస్తే అటువైపు విజయం రావడంతో ప్రతి ఎన్నికలకు ముందు ఉల్లం చేరిక ఎటువైపు అని పట్టణంలో చర్చ జరగటం విశేషం. ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయం సాధించడం గమనార్హం.

మాజీమంత్రి రజిని, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కార్యాలయాలుపై దాడి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పట్టణంలోని చంద్ర మౌళి నగర్, విద్యా నగర్‌లో ఉన్న మాజీమంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాల యాలుపై మంగళవారం రాత్రి గుర్తు తెలియని టీడీపీ కార్యకర్తలు రాళ్లు, కర్రలతో దాడి చేసి అద్దాలు పగులగొట్టి ఫర్నీచర్, కంప్యూటర్లు ధ్వంసం చేశారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కార్యాలయంలో ఉన్న మాజీ సీఎం వైఎస్ జగన్ చిత్ర పటాన్ని రోడ్డుకేసి కొట్టి కాళ్ళతో తొక్కారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని టీడీపీ కార్యకర్తలను తరిమికొట్టే ప్రయత్నం చేశారు. ఓట్ల లెక్కింపు అనంతరం జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేలు అందరూ భారీ మెజారిటీతో గెలుపొందటంతో ఉత్సాహంతో ఉన్న కార్యకర్తలు పోలీసులను సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కార్యాలయంపై రాళ్ల విసిరారు. టీడీపీ కేంద్ర కార్యా లయంపై వైసీపీ శ్రేణులు దాడులు చేసినపుడు అడ్డుకోలేని పోలీసులు ఇప్పుడెందుకు తమను అడ్డుకుంటున్నారని టీడీపీ కార్యకర్తలు పోలీసులను నిలదీశారు. మంత్రి రజిని, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కార్యాల యాలుపై దాడులు జరిగిన విషయాన్ని తెలుసుకున్న వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు భయాందోళనలకు గురైయ్యారు. మరోవైపు పట్టణం లో టీడీపీ, జనసేన కార్యకర్తలు కూటమి విజయోత్సవం సందర్భంగా బానా సంచా పేల్చుతూ బైకులుపై నినాదాలు చేస్తూ చక్కెర్లు కొట్టారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-పెదనందిపాడు : పర్యావర ణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, ధరణి పచ్చని అడవులతో ఆరోగ్యంగా ఉంటేనే జీవరాశికి మనుగడ, భవిష్యత్ సజావుగా సాగుతుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెదనందిపాడు శాఖా గ్రంధాల యం నందు పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గేరా మోహనరావు మాట్లాడుతూ మానవుల అనాలోచిత చర్యల వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న అనర్థాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమ విభాగం 1973 నుండి ఏటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధునిక జీవనశైలికి తోడు మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు భూమి, నీరు, గాలి, పర్యావరణ వ్యవస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, ఇటువంటి చర్యలను కట్టడి చేయడంతో పాటు, పర్యావరణ హితకరమైన సేద్య విధానాలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విరివిగా చెట్లు నాటడం, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, ఘన వ్యర్థాలను నిర్మూలించడం, ప్రజా రవాణా ను వినియోగించడం, సేంద్రీయ ఎరువులు వాడడం, అడవులను కాపాడుకోవడం, మానవాళి మనుగడ కోసం భూమిని పునరుద్ధరించడం, ఎడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకునే శక్తిని పెంపొందించడం వంటి లక్ష్యాలతో ప్రపంచ దేశాలు ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకు రాలు పి సుభాషిని, కె మంజుల, ఎం బుజ్జి, విద్యార్థులు పాల్గొన్నారు.